# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 1 | మే | 2025 | పేజీలు: 5




## కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సత్కరించిన ఎమ్మెల్యే పాయల

2

## భూ భారతి చట్టం అవగాహన సదస్సులు

# విజయవంతం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన భూభారతి నూత న ఆర్ఓఆర్ చట్టం-2025 అ వగాహన సదస్సులు జిల్లాలో ని 21 మండలాల్లో విజయవం తంగా కొనసాగి బుధవారం చివరి రోజు బేల మండలం ఉదయం, జైనథ్ మండలం కేంద్రంలో మధ్యాహ్నం నిర్వ హించి విజయవంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కా రం అవుతాయని అన్నారు. బుధవారం నిర్వహించిన సద స్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సదస్స్ సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి జ్యోతి ప్రజ్వలన గావించి, జయ జయ హే గీతం తో

..మిగతా 2లో



## అదిలాబాద్ జిల్లాలో శ్రీ బసవేశ్వర

# 892 జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలో విశ్వ గు రువు శ్రీ బసవేశ్వర 892 జన్మ దిన వేడుకలను ఘనంగా జ రుపుకున్నారు.విశ్వ గురువు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జన్మదిన వేడుకలను బుద వారం పట్టణం లోని బసవే శ్వర చౌక్ లో బసవేశ్వర చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘ ఐంగా నివాళులర్పించారు. కు ల వర్ణ వివక్ష ను రూపు మాప డం కోసం కృషి చేసిన మహానీ యుడు మహాత్మ బసవేశ్వరుని బాటలో ప్రతి ఒక్కరు నడవాల ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.పట్టణంలోని బస వేశ్వర చౌక్ వద్ద అధికారికంగా నిర్వహించిన బసవేశ్వర 892 వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వరుని విగ్రహా నికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ దుర్భర మైన జీవితాలు గడుపుతున్న ప్రజల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సమాజంలో వివక్ష తను రూపుమాపేందుకుకృషి చేసిన మహానీయుడు బసవే శ్వర అని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమా జంలో మార్పు కోసం ప్రతి పౌ రుడు పాటు పడాలన్నారు. పలువురు బీసీ సంఘాల నా యకులు, లింగాయత్ సమాజ్ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నా రు.

**బసవేశ్వర జయంతి సందర్భం గా నివాళు లు అర్పించిన బో రంచు శ్రీకాంత్ రెడ్డి**

కుల వ్యవస్థను వ్యతిరేకించి సమానత్వాన్ని ప్రబోధించిన

..మిగతా 4లో

# మాజీ మంత్రి నోరు అదుపులో పెట్టుకో

### జోగు రామన్నకు ఆత్రం సుగు ణ హెచ్చరిక

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి జోగు రామన్న నోరు అదుపులో పెట్టుకోవాల ని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ హెచ్చరించారు. బుధ వారం ఆదిలాబాద్ పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచా ర్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆమె మీడి యాతో మాట్లాడారు. ఇటీవల ఓ ప్రెస్ మీట్ తెలంగాణ మం త్రులు సీతక్క, పొంగులేటి శ్రీని వాస రెడ్డిలపై అనవసరంగా నో రు పారేసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న పై ఆగ్రహం వ్య క్తం చేశారు. అటు తన సొంత నియోజక వర్గం ములుగు ను ఇటు జిల్లా ఇంచార్జిగా ఆదిలా బాద్ ను రెండు కళ్ళుగా భావిం చి చూసుకుంటూ ప్రజల సమ స్యల పరిష్కారం కోసం పాటు పడుతున్న సీతక్క,మరో మం త్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురించి తప్పుగా మాట్లాడిన మాటలను ఆమె ఖండించా రు. వాళ్లను చర్చకు రమ్మనే ముందు నువు మంత్రిగా ఉన్న సమయంలో ఏ చేశావని ప్ర శ్నించారు. డబుల్ బెడ్ రూం లు ఇంటికో ఉద్యోగం హామీ ఎక్కడని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చూసి ఓర్వ లేక పోతున్నారని మండి పడ్డా రు. మాజీ మంత్రి మతిస్థిమి తం కోల్పోయి మాట్లాడుతు న్నాడని విమర్శించారు. నీతో చర్చకు తాను, అసెంబ్లీ ఇంచా ర్జి కంది శ్రీనివాస రెడ్డి చాలని, మంత్రులతో చర్చకు కూర్చునే అర్హత నీకు లేదన్నారు. తాము ఓడిపోయినా ప్రజల కోసం పని చేస్తున్నామని ప్రజల మధ్యనే ఉంటున్నామన్నారు. ఇప్పటి కై నా జోకుడు మాటలు కట్టిపెట్టి నోరు అదుపులో ఉంచుకోవాల ని సూచించారు. మరో మారు ఇలా మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు గిమ్మ సంతోష్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముని గేల విట్టల్, శ్రీలేఖ, ఐఎన్టి యూసి జిల్లా అధ్యక్షులు ము నిగేల నర్సింగ్, ఐఎన్టి యూసి జిల్లా ఉప అధ్యక్షులు కొండూరి రవి,నాయకులు మొహమ్మద్ రఫీక్, ఎం.ఏ కయ్యుమ్, నిమ్మ ల ప్రభాకర్, సంజయ్ రెడ్డి, అ శోక్, రాజీవ్, నల్వాల సుమ త దితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం అవగాహన సదస్సులు విజయవంతం



మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభు త్వం భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం- 2025 ఎప్రిల్14 న ప్రారంభించిందని, ఈ చట్టం లోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభి స్తుందని, ఈ చట్టం పై ప్రతి రై తు అవగాహన కలిగి ఉండాల ని తెలిపారు. రైతులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం భూదార్ చట్టాన్ని రూపొందిం చిందని ధరణి, భూ భారతికి మధ్య ఉన్న వ్యత్యాసాలను కలెక్టర్ వివరించారు. గతంలో ఏ చిన్న పొర పాటు దొర్లిన సవ రించే అవకాశం లేదన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందు లు దూరం కానున్నాయని పే ర్కొన్నారు. ఏదైనా భూమి రిజి స్ట్రేషన్ చేసినప్పుడు హద్దుల తో కూడిన పట్టా పాసుబుక్ తో పాటు ఇస్తారని, తద్వారా హె చ్చుతగ్గుల సమస్యలకు శాశ్వ త పరిష్కారం లభిస్తుందని అన్నారు. అతి త్వరలో పెండిం గ్ లేదా సాదా బైనమా దరఖా స్తులకు పరిష్కారం లభిస్తుం దని, తప్పుల సవరణకు ఫిర్యా దు అందిన వెంటనే స్థానిక తహశీల్దార్ 30 రోజుల విచార ణ చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జూన్ 2 అనంత రం అన్ని మండలాల్లో భూ భా రతిని అమలు చేస్తామని అ న్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, భూ భారతితో స మస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆన్నారు. చట్టాల పై ప్రతీ ఒక్కరూ అవగాహన క లిగి ఉండాలని ధరణి లో రైతు లు చాలా కష్టపడ్డారని , అన్ని సమస్యలకు ఈ కొత్త చట్టం లో పరిష్కారం లభిస్తుందని తెలి పారు. మనిషి జీవితంలో అ త్యంత అతి ముఖ్యమైనది భూమి అని అన్నారు. అనంత రం జైనథ్ మండల కేంద్రం లో చివరి సదస్సును నిర్వహించి రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తూ, భూ దార్ ద్వారా ఆదార్ కార్డ్ లాగే భూ దార్ కార్డు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. గత 14 రో జుల పాటు నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన స దస్సులు విజయవంతంగా ని ర్వహించడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ఏఎంసీ ఛై ర్మెన్, తహసిల్దార్ మార్కెట్ ఛై ర్మెన్ అశోక్ రెడ్డి, టెంపుల్ ఛైర్మె న్ రూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్ర జా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు దక్కిన గుర్తింపు

**కాగజ్‌నగర్ రూరల్: ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ సాధనకై కృషిచేసిన కళాకారులకు నింగి నేల - మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందించారు . ఈ యొక్క అవార్డు కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ కి చెందిన డొంగ్రి సంతోష్ ని నృత్య కళాకారుడుగా గుర్తించి శ్రీకాంత్ చారి అవార్డు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉంది నేను నిర్వహించే కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం కొరకు నాకు ఈ అవార్డ్ చాలా ఉత్సాహాన్ని అందించింది. మమ్మల్ని గుర్తించిన ఈ యొక్క సంస్థకు మా యొక్క కళాకారుల పక్షాన కళాకారులను ప్రోత్సహిస్తూ నందుకు సంస్థ నిర్వాహక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజేశ్వరరావు సేవలు మరువలేనివి

### బిఎఫ్ఆర్ఓ జ్ఞానేశ్వర్

**జైనూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ రేంజ్ లో డిప్యూటీ ఎఫ్ఆర్ఓగా విధులు నిర్వహించిన రాజేశ్వరరావు సేవలు మరువలేనివని బుధవారం రోజున ఎఫ్ఆర్ఓ జ్ఞానేశ్వర్ అన్నారు. అనంతరం ఆయన పదవీ విరమణ వేడుకలో జోడేఘాట్ రేంజ్ పరిధిలో పదవి విమరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మజారుద్దీన్ హాజరై శాలువాతో సత్కరించి మాట్లాడుతూ.. అటవీ సంరక్షణ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవడంలో రాజేశ్వరరావు ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సత్కరించిన ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి) కొత్తగా నియమితులైన ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణా రావు ని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా శాలువాతో సన్మానిం చి శు భాకాంక్షలు తెలిపారు. గ తంలో ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను గుర్తు చే సుకున్నారు. వరదల సమయం లో ద్విచక్రవాహనంపై తిరిగి జి ల్లా ప్రజల్లో ఎంతో ధైర్యం నిం పారని ఎమ్మెల్యే పాత రోజుల ను గుర్తు చేశారు. తాను సర్పం చ్ గా ఉన్నపుడు కలెక్టర్ గా ప ని చేసిన రామ కృష్ణారావు సేవ లను కొనియాడారు. జిల్లాలో పనిచేసిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గ ర్వంగా ఉందని చెప్పారు. ఎ మ్మెల్యే తోపాటు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు



## కిసాన్ సేవాసమితి సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** కిసాన్ సేవా సమితి సేవలు అ భి నందనీయమని ఎమ్మెల్యే ప వార్ రామరావ్ పటేల్ అన్నా రు. బుధవారం భైంసా పట్టణం లోని కిసాన్ గల్లీలో కిసాన్ సే వాసమితి ఆధ్వర్యంలో అంబ లి పంపిణి కార్యక్రమాన్ని ప్రా రంభించిన సందర్భంగా అయ న మాట్లాడారు. మరింత సేవా కార్యక్రమలు చేపట్టాలని ఆ కాంక్షించారు. ఈ సందర్భంగా గల్లీ ప్రముఖులు పలు సమస్య లు విన్నవించగా అయ్యప్ప ఆ లయం వెళ్ళడానికి సిసి రోడ్ డ్రైనేజీ నిర్మాణా నికి 25 లక్ష లు, గట్టు మైసమ్మ ఆలయం మెట్ల నిర్మాణం, సి.సి. డ్రైనేజీ, షెడ్డు నిర్మాణానికి నిధులు ఇ స్తానన్నారు. అదే విధంగా వ్య వసాయ పొలాలకు రోడ్ల నిర్మా ణం కోసం నిధులు మంజూరు చేస్తానన్నారు. మున్నూరు కా పు కళ్యాణ మండపని ర్మాణా నికి నిధులు ఇస్తానని,పనులు ప్రారంభించు కోవాలని సూచిం చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధ ర్, కిసాన్ సేవా సమితి అధ్య క్షులు అల్లంకొండ సాయినాథ్, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లే ష్, నాయకులు తుమొల్లదత్తా త్రి కుంట రాజ లింగు,గాలిరవి, డాక్టర్లు నగేష్, ముత్యంరెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్య క్షులు కాశినాథ్, నాయకులు కోర్వచిన్నన, కాశీనాథ్, బండా రి దిలీప్, సలహా సభ్యులు శ్రీని వాస్ కాస రోళ్ల ప్రవీణ్, తది త రులు పాల్గొన్నారు.





## గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత

### ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 100% పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం పదవతరగతి పరీక్ష ఫలితాల లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లో 65 ఆశ్రమ పాఠశాల లో పాఠశాలలు వంద శాతం ఉత్తీ ర్ణత సాధించా యని ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా ఆన్నారు. ఇదే మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో ఉమ్మడి అదిలా బాద్ ఆశ్రమ పాఠశాలలు అన్నీ వంద శాతం ఉత్తీర్ణత సాధించే లా, నాణ్యమైన విద్యను అం దించేలా, ప్రతీ ఆశ్రమ పాఠశా లలో మౌళిక వసతుల కల్పన కు కృషి చేస్తానని ఈ సందర్భం గా తెలుపుతూ విద్యార్థులను అభినందించారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాల సంవత్సరాల వారిగా
ఆదిలాబాద్: 2023-2024గత ఏడాది 91% కాగా
2024-2025 ఈ ఏడాది లో 99%, ఉత్తీర్ణత

నిర్మల్ :2023-2024 గత ఏడాది. 100% కాగా
2024-2025 ఈ ఏడాది 98%, ఉత్తీర్ణత

ఆసిఫాబాద్: 2023-2024 గత ఏడాది. 92% కాగా
2024-2025 ఈ ఏడాది 93%, ఉత్తీర్ణత సాధించారు.

మంచిర్యాల: 2023-2024గత
ఏడాది. 91% కాగా
2024-2025 ఈ ఏడాది. 95%. ఉత్తీర్ణత సాధించడం జరి గిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త తెలిపారు.

# రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగితే చర్యలు

**రాత్రి 11 దాటితే యువత ప్ర జలు అనవసరంగా బయట తిరగరాదు**

**ఆపరేషన్ ఛబుత్ర నిర్వహణ**

**100 మంది యువకులకు కౌ న్సిలింగ్, తల్లిదండ్రులకు అప్ప గింత**

**పదేపదే అనవసరంగా తిరిగే వారిపై చట్ట ప్రకారం చర్యలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** అర్ధరాత్రి జిల్లా వ్యాప్తంగా ము ఖ్యంగా పట్టణాలలో అనవస రంగా, అకారణంగా తిరిగే వా రిపై చట్టపకారం చర్యలు తీసు కోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. ఆది లాబాద్ పట్టణంలో గత రాత్రి ఆపరేషన్ ఆపరేషన్ ఛబుత్ర నిర్వహించడం జరిగిందని జి ల్లా ఎస్పీ తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో 11:3 0 గంటల తర్వాత ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి నేతృ త్వంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా యువత ప్రజలు పెద్ద ఎత్తున అకారణంగా, అన వసరంగా సంచరిస్తున్న 100 మందిని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లను తర లించి కౌన్సిలింగ్ నిర్వహించ డం జరిగిందని తదుపరి యు వతను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలి పారు. ఇలా ఆదిలాబాద్ పట్ట ణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందని పదే పదే ఆధారంగా సంచరిస్తున్న పట్టేవాడిన వారిపై చట్ట ప్రకా రం చర్యలు తీసుకోబడతాయ ని హెచ్చరించారు. అకారణం గా ఎవరైనా రోడ్ల పై గద్దలపై హెూటళ్ల ముందు భాగంలో ప్ర ధాన కూడళ్ల వద్ద వారి వారి వీధులలో అనవసరంగా కూ ర్చోకుండా ఉండాలని సూచిం చారు. ఆదిలాబాద్ పట్టణ వ్యాపార సమూహాలు 10:30 గంటలకు మూసి వేయబడ తాయని, తదుపరి 11 గంటల వరకు ఇళ్లకు చేరుకుని కుటుం బంతో, బంధుమిత్రులతో, స్నే హితులతో ఇంటి వద్ద గడపా లని, అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని సూ చించారు. ఈ కార్యక్రమం ము ఖ్య ఉద్దేశం అర్ధరాత్రి పట్టణం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ప్రశాంత వా తావరణము కలగజేయడాని కి మరియు నేరాలను నియంత్ర ణకు యువత ఎలాంటి గొడవ లకు దారి తీయకుండా ప్రమా దాల నివారణకు దోహదపడు తుందని తెలియజేశారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో నేర రైతు జిల్లాగా ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి ఆసాంఘి క కార్యకలాపాలు చోటు చేసు కోకుండా ఉండేందుకు నిర్వ హించడం జరుగుతుందని తె లిపారు. ఇదేవిధంగా అర్ధరాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, గంజాయి టెస్టులు ని ర్వహించడం జరుగుతుందని యువత సన్మార్గంలో ఉండాల ని,చెడు వ్యసనాలకు బానిస కాకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. అత్యవసర సమయం లో, ప్రయాణాలకు వెళ్లేవారు, ఆసుపత్రులకు వెళ్లేవారు, ప నులు ముగించుకొని ఇళ్లకు వెళ్లేవారు, ఉద్యోగాలకు వెళ్లే వారు, తిరిగి వచ్చేవారు కా కుండా వేరే ఎవరు తిరిగినా పోలీసులు చట్టప్రకారం చర్య లు తీసుకోబడతారని తెలిపా రు. ఈ ఆపరేషన్ లో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తో పాటు పట్టణ సీఐలు డి సునీల్ కుమార్, సిహెచ్ కరు ణాకర్, రూరల్ సిఐ పనిధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ఎం చం ద్రశేఖర్, తదితరులు పాల్గొన్నా రు.



## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**గుడిపేటలో అభివృద్ధి కార్యక్ర మాలు పరిశీలించిన కుష్బూ గుప్తా ఐఏఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఐటీడీఏ తరపున సంపూ ర్ణ మద్దతును అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త స్పష్టం చేశారు. కు ష్బూ గుప్తా ఐఏఎస్, ప్రాజెక్టు ఆఫీసర్ (పిఒ), ఐటిడిఎ మంగ ళవారం గుడిపేట గ్రామాన్ని సందర్శించి తిర్యాని మండ లం లో వాసన్ సంస్థ ఆధ్వర్యం లో ఎల్ఐసి -ఎచ్ఎఫ్ఎల్ సహకా రంతో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరి శీలించారు.ఈ సందర్భంగా పిఒ సంగమేశ్వర ఉమ్మడి నీటి వినియోగదారుల సంఘం ఏ ర్పాటుచేసిన సోలార్ ఇరిగేషన్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ద్వారా 24.30 ఎకరాల భూమిలో 17 మంది రైతులు రబీ పంటల సాగు కోసం రక్షక తడులు వేయ గలుగుతున్నా రు. అలాగే సోలార్ మొబైల్ కార్ట్ పనితీరును కూడా వివ రంగా పరిశీలించారు. తరువా త వాసన్ ప్రతినిధులు నాటు కోళ్ల పెంపకం, ప్రకృతి వ్యవసా య విధానాలు, పోషణ వనిత ల ద్వారా నిర్వహిస్తున్న పోష కాహార అవగాహన కార్యక్రమా ల గురించి వివరించారు. లబ్ధి దారులు ఈ కార్యక్రమాల వల్ల తమ జీవనోపాధిలో వచ్చిన మార్పులను పిఒ తో పంచుకు న్నారు. ఈ సందర్భంగాకుష్బూ గుప్తా ఐఏఎస్ గ్రామ పెద్దలను, వాసన్ సంస్థను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృ ద్ధి కార్యక్రమాలకు ఐటిడిఏ నుండి సంపూర్ణ మద్దతు అం దిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో పిహెచ్ ఓ, డి ఈ ఐటీ డీఏ, జిల్లా మేడి మో తీరాం, గిన్నెదరి రాయ్ సెంటర్ సార్ మేడి ఆడతాను, సిపిఎఫ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నా రు.



## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**నేడు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర కొ కన్వీనర్ గోడం గణేష్ తెలి పారు.తుడుం దెబ్బ రాష్ట్ర కమి టీ పిలుపు మేరకు మధ్య భార త దేశంలోని ఆదివాసులపై జ రుపుతున్న ధమన కాండను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెం టనే ఆపాలని, ఆపరేషన్ కగా ర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చ లకు పిలిచి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపా డాలని, ఆదివాసుల హత్యల ను, దాడులను వెంటనే ఆపా లని డిమాండ్ చేస్తూ నేడు 1 (గురు వారం)న ఉదయం 10:30 గంటలకు అదిలాబాద్ జిల్లా కలె క్టర్ కార్యాలయం ముందు నిరసన తెలుపడం జ రుగుతుందని, అనంతరం మె మోరండం సమర్పించడం జరు గుతుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మేధావులు ప్రజా స్వామ్య వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయా లని ఆయన కోరారు.

## లింగాపూర్ హైస్కూల్‌లో 100% ఉత్తీర్ణత

**మండలంలో టాపర్‌ను ఇచ్చిన పాఠశాల**

**కడెం, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం మండలం లో ని లింగాపూర్ ప్రభుత్వ హైస్కూల్ ప్రతిభాపరంగా చక్క టి విజయం సాధించింది. పద వ తరగతిలో విద్యాభ్యాసం పూర్తి చేసిన 80 మంది విద్యా ర్థులూ ఉత్తీర్ణులవగా, పాఠశా ల 100 శాతం ఉత్తీర్ణత సాధిం చి మండలంలో టాప్ గా నిలి చింది.మండల టాపర్‌గా ఏం. జీవన జ్యోతి 563 మార్కుల తో, రెండవ స్థానంలో బి. అర్చ న 554 మార్కులతో, మూడవ స్థానంలో యస్. వర్షిత 551 మార్కులతో నిలిచారు. ము ఖ్యంగా 31 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సా ధించటం గర్వకారణమని పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు బచ్చు వెంకటరమణ తెలిపా రు.విద్యార్థుల పట్టుదల, ఉపా ధ్యాయుల అంకితభావంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యా యని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు హర్షం వ్యక్తం చేశారు.



## మే డేను ఘనంగా జరుపుకోవాలి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్**

**వాల్ పోస్టర్స్ విడుదల**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** 139 వ. మేడే ను జిల్లా వ్యా ప్తంగా సంగటిత, అ సంగటిత కార్మికులు ఘనంగా జరుపు కో వాలని ఏఐటీయూసీ జిల్లా ప్ర ధాన కార్యదర్శి,సిర్ర దేవేందర్ మరియు డిప్యూటీ ప్రధాన కా ర్యదర్శి గాజంగుల రాజులు పిలుపునిచ్చారు. బుదవారం ఆదిలాబాద్ ఏఐటీయూసీ జి ల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేం దర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఏఐటీయూసీ జిల్లా కా ర్యాలయం భూక్తపూర్ లో 13 9 వ. మేడే వాల్ పోస్టర్లను ప్రె స్ కు విడుదల చేశారు. సిర్ర దేవేందర్ మాట్లాడుతూ వచ్చే నెల మేడే ను జిల్లాలో మున్సి పల్, కార్మికులు రిమ్స్, కార్మికు లు సివిల్ సప్లైయ్, కార్మికులు అంగన్వాడీ, ఆశ, కార్మికులు ఆటో, బీడీ, సిసిఐ, బ్యాంకింగ్, సిడబ్లుసి, కార్మికులు సంగటి త, అ సంఘ టీత, అన్ని రంగా ల్లో పని చేస్తున్న కార్మికులంద రు ఆయా కూడలిలల్లో అన్ని అడ్డాల వద్ద,అన్ని శాఖ కార్యా లయాల వద్ద, ఏఐటీయూసీ జెండాలు తోరణాలతో అలంక రించుకొని ఘనంగా జరుపుకో వాలన్నారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి పోరాటాల కు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికు లు ఎన్నో పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగు తుందన్నారు. అంటే సమాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సం ఘం పెట్టుకునే హక్కు, ఇలా చె ప్పుకుంటూ పోతే కార్మికులు పో రాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం తో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నా రు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశం లో అన్ని రంగాల లో పని చేస్తున్న 55 కోట్ల కార్మి కులను మోసం చేసి ఆధాని, అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు సంపా దను అప్పనం గా అప్ప చెప్పి కార్మికవర్గాన్ని బానిస యుగానికి తీసుకుపో యే కుట్రలు చేస్తుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కళ్ళేపెల్లి గంగయ్య, తెలంగాణ మెడికల్ ఎంప్లాయి స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రమేష్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డోంగ్రే చందు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం డి ము జీబ్, మున్సిపల్ ఎంప్లాయిస్ %ఒ% ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క శంక ర్, కోశాధికారి సురేష్, కార్మికు లు సురేష్, సంతోష్, ప్రశాంత్, లు పాల్గొన్నారు.



## ఉగ్రవాదులను కూకటివేళ్లతో పెకలించి వేయాలి

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది**

**ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఉగ్ర వాదాన్నికూకటి వేళ్లతో పెకిలించి వేయాలని, ఉక్కు పాదంతో అణచి వేయాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాద దాడికి నిరసనగా బు ధవారం తన క్యాంపు ఆఫీస్ బ యట ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. పాకిస్తాన్ డౌ న్ డౌన్ అంటూ నినాదాలు చే శారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ప్రమాదమేనని దాన్ని పూర్తిగా అంత మొందించాల న్నారు. ఇందుకు కేంద్రం తీసు కునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తమ అగ్రనేత రాహల్ గాంధీ చెప్ప డాన్ని గుర్తు చేశారు.ఈదాడిలో మృతి చెందిన వారికి ఘన ని వాళ్లు అర్పిస్తున్నామన్నారు. వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఈ మీడియా స మావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాం గ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గు డిపల్లి నగేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రా వు, ఎం.ఏ షకీల్, ఎన్. ఎస్. యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి రంగి నేని శాంతన్ రావు, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ మునిగేల విట్టల్, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,యెల్మెల్వార్ రా మ్ కుమార్, సంద నర్సింగ్,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,తాజా మాజీ మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కు మార్, ఐఎన్టియూసి జిల్లా అ ధ్యక్షులు మునిగేల నర్సింగ్, నాయకులు బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, సింగిరెడ్డి రామ్ రెడ్డి,దొగ్గలి రాజేశ్వర్,అల్చెట్టి నాగన్న,కొండూరి రవి, మొహ మ్మద్ రఫీక్, ఎం.ఏ కయ్యుమ్, నిమ్మల ప్రభాకర్, అశోక్,అతిక్ ఉర్ రహమాన్,అంజద్ ఖాన్, అయాస్ తదితరులు పాల్గొ న్నారు.

## అదిలాబాద్ జిల్లాలో 97.18 శాతం ఉత్తీర్ణత

**పదిలో మళ్లీ**

**బాలికలదే పై చేయి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రైవేటు పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పా ఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బు ధవారం వెలువడిన పదవ తర గతి పరీక్ష ఫలితాలలో 97.18% జిల్లా లో ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈసారి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉ న్న పాఠశాలల్లో అత్యధిక ఫలి తాలు వచ్చాయి. ఆశ్రమ పాఠ శాలలో చదువుకుంటున్న వి ద్యార్థులు 99.76 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 10050 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 9767 మంది విద్యార్థులు ఉత్తీ ర్ణులయ్యారు. ఈ పదవ తరగ తి పరీక్ష ఫలితాల్లో మళ్ళీ బా లికలే పై చేయగా నిలిచారు. బాలురు 5058 మంది హాజరు కాగా 4890 మంది ఉత్తీర్ణు ల య్యారు. 4992 మంది బా లికలు హాజరు కాగా 4877 మంది బాలికలు ఉత్తీర్ణత సా ధించారు. 96. 68 శాతం మం ది బాలురు, బాలికలు 97.70 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఉన్న ఆశ్రమ పాఠ శాలల్లో జరుగుతున్న విద్యా ర్థులు అధిక ఫలితాలను సా ధించారు. 1499 మంది వి ద్యార్థులు ఆశ్రమ పాఠశాలలో చదువు కుంటూ పరీక్షలకు హాజరు కాగా 1480 మంది వి ద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గిరిజన సంక్షేమశాఖ పాఠశాల ల్లో 425 మంది విద్యార్థులకు గాను 424 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

## కెసిఆర్ సభలో జనాన్ని చూసి
# కాంగ్రెస్ మంత్రులకు మతిభ్రమించింది

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఆపేసి మంత్రుల కమిషన్ లు దోచి పెడుతుంది.. మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన సభకు భారీగా జనం తరలి రావడం చూసి కాంగ్రెస్ పార్టీ నేతలకు కడుపు మంటగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సభకు వచ్చిన ఆదరణను ఓర్వలేకనే తమ నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ పై రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు విమర్శలు చేయడం పై మాజీ మంత్రి మండిపడ్డారు. ఆదిలాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రులు సీతక్కకు బుద్ధిలేదని, పొంగులేటికి పొగరెందుకు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, దాన్ని మాజీ సీఎం సభలో ప్రస్తావిస్తే కాంగ్రెస్ నేతలకు మింగుడు పడలేదన్నారు. ఏ బిల్లుల మంజూరుకు కాంగ్రెస్ నాయకులు కమీషన్ లు తీసుకుంటున్నారని రామన్న ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు పరిపాలించే సత్తానేలేదని, అలాంటివారు కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించే ప్రతిపక్షం గొంతును నొక్కేందుకు కేసుల పేరుతో ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని సభలో మాట్లాడిన కేసీఆర్ పై మంత్రులు విమర్శలు చేయడం, పదవి కోల్పోయిందనే ఇలా మాట్లాడారని అనడం సిగ్గుచేటు అన్నారు. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహం నెలకొందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బి ఆర్ఎస్



పార్టీకి బ్రహ్మరథం పట్టి మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా తెచ్చి తీరుతారన్నారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అలాల్ అజయ్,ఆశ్రాఫ్, మెట్టు ప్రహ్లాద్, గంద్రత్ రమేష్, మార్శెట్టి గోవర్ధన్, రాజన్న,సేవ్వా జగదీష్, సాజితుద్దీన్, బట్టు సతీష్, వేణు యాదవ్,కొండ గణేష్,ధమ్మాపాల్, దేవన్న,ఆన్సర్,బుట్టి శివ,కుమ్రా రాజు,ముఖిమ్, తదితరులు పాల్గొన్నారు.





## గుస్సాడి టోపీతో కలెక్టర్‌ను సత్కరించిన ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రజాస్వామ్య సుపరి పాలన పురస్కారం అందుకు న్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ క్క సన్మానించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి గుస్సా డి టోపీని బహుకరించి, సత్క రించారు. జిల్లా ఖ్యాతి దేశమం తా వ్యాప్తి చెందేలా కృషిచేశార ని కలెక్టర్ పనితీరును కొనియా డారు. సుగుణక్క వెంట సమ క్కమహారాజ్, కోరేంగ యశ్వం త్ రావ్, పటేల్ పెందోర్, భగ వంత్, జంగుబాయి దేవస్థానం క రోడల్ ఎచ్ కె. రాము, ధర్మ రావ్, వెంకటేశ్వర్, జ్ఞానేశ్వర్, విఠల్, విజయ్, అతిష్ తది తరు లు ఉన్నారు.

## అదిలాబాద్ జిల్లాలో శ్రీ బసవేశ్వర 892 జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

అభ్యుదయవాది మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ బసవే శ్వర చౌక్ లో అయన విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. స మాజంలో ఉన్న అనేక మూఢా చారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడా నికి కృషిచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వారి సేవలను గుర్తుచేసుకుంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మావ ల మండల అధ్యక్షులు ధర్మ పు రి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, వెంకటేష్, జ్ఞానేశ్వ ర్, హక్కీ తదితరులు పాల్గొన్నారు.



## లాండ సాంగ్వి వాగులో పూడిక తీత

**తిరిగి జలకళను సంతరించుకు న్న వాగు**

**కంది శ్రీనివాస రెడ్డి తో పాటు అధికారులకు కాంగ్రెస్ శ్రేణుల కృతజ్ఞతలు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణానికి తాగు నీరు అందించే లాండ సాంగ్వి వాగులో పూడిక తీసి నీటి ల భ్యత పెరిగేలా చేశారు. దీంతో పూర్తిగా ఎండిపోయిన వాగు లో మళ్లీ జలకళ సంతరించుకు ని నీటి ఎద్దడి తీరనుంది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల వాగు ఎండిపోయిన సందర్భంలో వాగును సందర్శిం చి భూగర్భ నీటి మట్టం లోతు పెంచి ప్రజల నీటి కష్టాలు తీ ర్చేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను ఆయన లేఖ ద్వారా కోరడంతో అధికారులు పూడిక తీత పనులు చేపట్టినట్టు తెలి పారు. పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి తీరేలా చేసిన కంది శ్రీని వాస రెడ్డికి వెంటనే స్పందించి నిధులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమీష నర్ సిబ్బందికి పట్టణ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు.



## బాసర మండల టాపర్‌గా నిలిచిన నాగభూషణం విద్యాలయం విద్యార్థి

**బాసర ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** బాసర నాగభూషణ విద్యాలయానికి చెందిన విద్యార్థి మదునూరుకర్ పవన్ 564 మర్క్స తో మండల్ టాపర్ గా నిలిచాడు. ముఖే%ఐఅ% ధన్యశ్రీ దొడపూర్ 556 గా రెండవ స్థానంలో నిలిచింది మొత్తం 55 విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు... ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జె.బాబురావు ప్రధానోపాధ్యాయులు సులోచన విద్యార్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె విరమణ

బాసర ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) బాసరఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకులు నిరవధిక సమ్మెను విరమించారు. ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యాపకులతో సమావేశమై మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, తమ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ఆలోచిస్తుందని తెలిపారు. ఒప్పంద అధ్యాపకులకు ఏ విధంగానైనా న్యాయం చేయాలని చూస్తుందని వెల్లడించారు. అధ్యాపకులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి వివిధ రూపాల్లో నిరసనలు ప్రజా ప్రభుత్వం దృష్టి సారించే విధంగా చేసామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు నిరవధిక సమ్మెను విరమిస్తున్నామని తెలిపారు. నిరవధిక సమ్మె పట్ల స్పందించి, విరమించు కోవాలని సూచించిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓ ఎస్ డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ సాగి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమ్మె కాలంలో తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్, సతీష్ కుమార్ మంద, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, శ్రీనివాస్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రమాదేవి, వసంత్ బాబు, ప్రభాకర్ రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న గజానంద్ నాయక్

నార్నూర్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ తాక్ సాండే లింబారావ్ కుమారుడు మరియు సిస్లే బాబారావ్ కుమార్తె వివాహం నార్నూర్ లోని ఫంక్షన్ హల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానుభావుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారికీ కానుకను అందజేశారు.వివాహ వేడుకలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, పంచాయతీ రాజ్ %ఐజు% ధర్మేందర్ ఆడే, మాజీ జెడ్పిటిసి హేమలత బ్రిజులాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే,లెక్చరర్ బాలాజీ కాంబ్లే, మాజీ ఎంపిటిసి దుర్గే రుకుమాబాయి, డైరెక్టర్ కాంతారావు, మాజీ ఎంపిటిసి పరమేశ్వర్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్ ఆడే, బిజెపి కార్యవర్గ జిల్లా సభ్యుడు ప్రకాష్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రాథోడ్ సుభాష్, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్, బాణోత్ ప్రణీత సూర్ సింగ్, సీనియర్ రిపోర్టర్ దుర్గే మహేందర్, బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖాసిం, అన్నా భావు సాఠె అధ్యక్షుడు కోర్రల మహేందర్, చౌహన్ దేవిదాస్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్, విజయ్ చాలుర్కర్, మహమ్మద్ ఖురేషి, జాకీరుల్ల ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్, జాడే శివ, దుర్గే గుణవంతరావు, అరవింద్, సల్మాన్, దేవిదాస్, విలాస్, బిందాస్,దుర్గే కేశవ్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటికి గర్వకారణమైన ఘనత

### విద్యా రంగంలో విశిష్ట సేవలకు ఇండిగ్లోబల్ లీడర్షిప్ అవార్డ్ 2025 వీసీ . గోవర్ధన్ కి ప్రదానం

బాసర ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) బాసర ఆర్జీయూకేటీకి గర్వకారణమైన సందర్భం. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా. ఏ. గోవర్ధన్ గారు విద్యా రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇండిగ్లోబల్ లీడర్షిప్ అవార్డ్ %-% 2025 అందుకున్నారు. ఈ అవార్డు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ లో ఘనంగా నిర్వహించిన 3వ ఇండిగ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్టివల్లో ప్రదానం చేయబడింది.ఇండిగ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్టివల్ భారతదేశంలోని ప్రముఖ విద్యా సంస్థల సీనియర్ ప్రొఫెసర్లు, పారిశ్రామికవేతలు, పాలసీ మేకర్ల సమక్షంలో నిర్వహించబడే ప్రతిష్టాత్మక వేదిక. ఈ వేదికపై సీనియర్ ప్రొఫెసర్ గోవర్ధన్ గారి నాయకత్వం, శ్రద్ధ, దూరదృష్టిని ప్రశంసిస్తూ లీడర్షిప్ అవార్డు ప్రదానం చేయడం గర్వకారణం. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యా రంగంలో 30 సంవత్సరాలకు పైగా అనుభవం, పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు, 555కు పైగా పబ్లికేషన్లు, టెక్నాలజీ ఆధారిత విద్యా విధానాల అభివృద్ధికి కృషి, ఆర్జీయూకేటిని ఉత్తమ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక దృష్టి, నూతన విద్యా విధానాల రూపకల్పనలో భాగస్వామ్యం నెలకొల్పడానికి చేసే ప్రయత్నాలతో ఈ గౌరవం ఆయనకు లభించడం గర్వకారణమని, విద్యార్థుల పట్ల నిబద్ధత, ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని చాటిచెప్పుతుందని ఓఎస్డి




ప్రొఫెసర్ మురళీ దర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తరపున వీసీ సీనియర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.




## పది ఫలితాల్లో ఆశాజనకం

### రాష్ట్రస్థాయిలో 15 వ స్థానం.. దక్కని హెట్రిక్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్30 ,( ప్రజాజ్యోతి ). పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా ఆశాజనకమైన ఫలితాలను సాధించింది మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 15వ స్థానాన్ని కైవసం చేసుకుంది. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే రాష్ట్రస్థాయిలో వెనుకబడినప్పటికీ ఉత్తమ ఫలితాలను సాధించింది. 9123 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 8882 మంది విద్యార్థులు 96.6% ఉత్తీర్ణతను సాధించారు . 441 మంది బాలురకు గాను 4261 85.95% 4682 బాలికలకు గాను 4561 మంది 97.42% ఉత్తీర్ణతను పొందారు. 2022 -23 ,2023 -24 విద్యా సంవత్సరంలో వరుసగా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని కవసం చేసుకున్న విషయం తెలిసిందే. గతంలో పనిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి బదిలీ కావడం ఆయన స్థానంలో రామారావు విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు . జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు ప్రీ ఫైనల్ పరీక్షలకు ముందుగానే రెండు మాదిరి పరీక్షలు నిర్వహించి ఫలితాల్లో వెనుకబడిన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు మెరుగైన ఫలితాలు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు ఫలితంగా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవకున్నప్పటికీ ఆశాజనకమైనటువంటి ఫలితాలను సాధించామని పలువురు ఉపాధ్యాయులు అన్నారు ఆయా పాఠశాలలో 100% ఫలితాలను సాధించిన ఉపాధ్యాయులను విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అభినందించారు.





## అమ్మవారి సన్నిధిలో అక్షయ త్రుతీయ సందడి

### అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం

బాసర ఏపిల్ 30 (ప్రజా జ్యోతి) బాసర గోదావరిలో పుణ్య స్నానాల అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించిన భక్తులు.. భక్తులతో కిట కిట లాడుతున్న అమ్మవారి ఆలయం.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ డి సి సి బి చైర్మన్ అడ్డి భోజారెడ్డి దంపతులు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

### పదవ తరగతి ఫలితాల్లో ద

### ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్30 ,( ప్రజాజ్యోతి ). పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శు భాకాంక్షలు తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి విజయాన్ని సాధించిన విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ స్పందిస్తూ, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించండి" అని ఆకాంక్షించారు. అనుతీర్ణులైన విద్యార్థులు అధైర్యపడవద్దని, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటూ విజయం వైపు ప్రయాణం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.